క్లుప్తంగా

బాధ్యతగా విధులు నిర్వర్తించండి



దేవుపల్లి అంగన్‌వాడీకేంద్రం-2 ఆయాకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: కొత్తగా విధుల్లో చేరిన అంగన్ వాడీ ఆయాలతో పాటు, కార్యకర్తలు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అ న్నారు. మండలంలోని దేవుపల్లి అంగన్‌వాడీ కేంద్రం-2 ఆయాగా నియమి తులైన కాసా వరలక్ష్మికి ఎమ్మెల్యే అప్పలనరసయ్య విజయనగరంలోని తన క్యాంపు ఆఫీస్‌లో సోమవారం నియా మక పత్రం అందజేశారు. కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.4.80 లక్షలతో గ్రావెల్ రోడ్డు



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ నరసింహమూర్తి, నాయకులు

గుర్ల: మండలంలోని జమ్ము గామానికి ఆనుకుని ఉన్న పశువుల కల్లాల నుంచి పైడితల్లి అమ్మవారి గుడి వరకు రూ.4.80 లక్షల జిల్లా పరిషత్ నిధులతో గ్రావెల్ రోడ్డు వేయిస్తున్నామని సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి తెలిపారు. గ్రామపెద్దలతో కలిసి సోమవారం ఆయన భూమిపూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. మాజీ సర్పంచ్ జమ్ము రామునాయుడు, జమ్ము రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గంట్యాడ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం ఝాన్సీ, పీడీ రాజు

గంట్యాడ: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ పోటీలకు స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. విజయనగరంలో ఇటీవల నిర్వహించిన అండర్ -19 ఫెన్సింగ్ జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు బి.గౌతం, డి.దివాకర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని హెచ్‌ఎం ఝాన్సీ సోమవారం తెలిపారు. నవంబర్ 1వ తేదిన నంద్యాల పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు జిల్లా తరఫున పాల్గొననున్నారు. విద్యార్థులతో పాటు పీడీలు రాజు, శ్రీనును హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

లయన్స్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

చీపురుపల్లి: స్థానిక లయన్స్ క్లబ్, స్టార్స్ లయన్స్‌క్లబ్ సంయుక్తంగా సోమవారం స్థానిక లయన్స్‌క్లబ్ హాల్‌లో సోమవారం ఉచి త వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో విజయనగరానికి చెందిన శ్రీ సాయిసూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు సేవలం దించారు. 64 మందికి వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్, స్టా ర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూరు దుర్గారావు, ఎస్.వి.జి. శ్రీనివాసరావు, ప్రతినిధులు ఎస్.సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- పాఠశాలలకు వంటపాత్రల అందజేత



గంట్యాడ: రామవరం ఉన్నత పాఠశాలలో ఎండీఎం నిర్వాహకులకు వంటపాత్రలు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి



దత్తిరాజేరు: పెదమానాపురం ఉన్నత పాఠశాలలో ఎండీఎం నిర్వాహకులకు వంటపాత్రలు అందజేస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి



గుర్ల: జమ్ము ప్రాథమిక పాఠశాలలో ఎండీఎం నిర్వాహకులకు వంటపాత్రలు అందజేస్తున్న సర్పంచ్ నరసింహమూర్తి

గంట్యాడ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రోజుకో మెనూతో ప్రభుత్వం మధ్యాహ్న భోజ నం అందిస్తోందని ఎంపీపీ పీరుబండి హైమావతి తెలిపారు. మండలంలోని రామవరం ఉన్నత పాఠశా లకు ప్రభుత్వం సమకూర్చిన వంట పాత్రలను మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) నిర్వా హకులకు సోమవారం అందజేశారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పోషక విలువలతో కూడి న ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. వంటకాలను రుచిగా వండాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు పీరు బండి జైహిందీకుమార్, హెచ్‌ఎం ఎం.యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా మెనూ అమలు

దత్తిరాజేరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పక్కాగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి ఎండీఎం నిర్వాహకులకు సూచించారు. పెదమనాపురం ప్రాథమిక,ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం సమకూర్చిన కొత్త వంట పాత్రలను ఉపాధ్యాయులతో కలి సి వంట నిర్వాహకులకు సోమవారం అందజేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడు తూ విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహ న్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం వంటపాత్రలను అందజేస్తోందని చెప్పారు.అలాగే వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఇంగి లాపల్లి ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎండీఎం నిర్వాహకులకు వంట పాత్రలు అందజేశారు. పెదమానాపురం సర్పంచ్ గొటివాడ దాసు,వైఎస్సార్‌సీపీ నాయ కుడు గర్భాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన, రుచికర భోజనం అందించాలి

గుర్ల: విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందించే మధ్యాహ్న భోజనం నాణ్యంగా, రుచికరంగా ఉండాలని ఎండీఎం నిర్వాహ కులకు జమ్ము సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి సూచించారు. జమ్ము ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం సమకూర్చిన వంటపాత్రలను ఎండీఎం నిర్వాహకులకు సోమవారం అందజేశారు. వైఎ స్సార్‌సీపీ నాయకులు జమ్ము రామ్మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంఘం మహాసభ



మహాసభలో మాట్లాడుతున్న రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

శృంగవరపుకోట: స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో డేగల అప్పలరాజు అధ్యక్షతన ఏపీ రైతుసంఘం జిల్లా ప్రథమ మహాసభను సోమవారం నిర్వహించారు. రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడలో నవంబర్ 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాలతో భారీ సదస్సు నిర్వహించి, ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలను ఎండగట్టనున్నట్లు తెలిపారు. ఢిల్లీ సరిహద్దుల్లో అయిదు రాష్ట్రాల రైతులు 13నెలల పాటు పోరాటా లు చేసి అడ్డుకున్న నల్ల చట్టాలను తిరిగి రైతుల మెడపై పెట్టే ప్రయత్నాలు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. లాభాలతో నడుస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేట్ శక్తులకు అమ్మేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. అనంతరం రైతు సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఒమ్మి రమణ, పురం అప్పారావు, మన్యం జిల్లా కార్యదర్శి అప్పలనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ, డేగల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ తల్లి పండగ



అమ్మవారి ఘటాల ఊరేగింపు

గజపతినగరం: మండలకేంద్రంలో గ్రామ దేవత బంగారమ్మతల్లి పండగ సోమవారం ఘనంగా నిర్వహించారు. డప్పు,వా యిద్యాలు, మేళతాళాలతో అమ్మవారి ఘటాలను ఊరేగించారు. మంగళవారం అనుపోత్సవం నిర్వహించనున్నారు. రెండేళ్లకొకసారి నిర్వహించుకునే పండగ కావడంతో దూర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులు అంతా చేరుకోవడం, బంధువులతో ప్రతీ ఇళ్ల కిటకిట లాడింది.

రేపటి నుంచి రామాలయ ప్రతిష్ఠోత్సవాలు

దత్తిరాజేరు: మండలంలోని బలభద్రరాజపురంలో బుధవారం నుంచి శుక్రవారం వరకు రామాలయ ప్రతిష్ఠోత్సవాలు నిర్వహించనున్నట్లు స్థానికుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ సోమవారం తెలిపారు. మూడురోజుల పాటు వేదపండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు చేసి, ఆలయప్రతిష్ఠ చేయనున్నట్లు పేర్కొన్నారు. పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం



వృద్ధురాలికి మందుల కిట్ అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు,జెడ్పీటీసి సూర్యప్రకాశరావు

బొండపల్లి: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎంపీపీ చల్లా చలంనాయుడు,జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు తెలిపారు. 'జగనన్న ఆరోగ్యసురక్ష' కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్త పాలెం గ్రామ సచివాలయ ఆవరణంలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు.శిబిరంలో ప్రజలకు వైద్యు లు అందిస్తున్న సేవలను పరిశీలించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్ర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, నాయకులు మంత్రి గోవింద, సాలాపు పెంటంనాయుడు, వేమలి వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు మహేంద్రవర్మ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కళ్లెంపూడిలో కొలువుదీరిన గౌరమ్మ



కళ్లెంపూడిలో కొలువుదీరిన గౌరమ్మ

లక్కవరపుకోట: గౌరమ్మ సంబరాల్లో భాగంగా మండలంలోని కళ్లెంపూడి గ్రామంలో ఆదివారం రాత్రి గౌరీ,పరమేశ్వరుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ముందుగా గ్రామంలో గౌరీ,పరమేశ్వరుల విగ్రహాలను మేళ తాళాలతో ఊరేగించారు. 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.


గొట్లాంలో మూడు పూరిళ్లు దగ్ధం



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బొండపల్లి: మండలంలోని గొట్లాం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ప్రమాదానికి సంబంధించిన వివరాలు... గ్రామంలోని రామాలయం వీధికి సమీపంలోని పతివాడ అంకమ్మ ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. మంటలు పక్కనే ఉన్న పతివాడ పైడమ్మ,పైల నారాయణమ్మ ఇళ్లకూ వ్యాపించడంతో మూడిళ్లూ కాలిపోయాయి. విజయనగరం నుంచి అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక శకటంతో వచ్చి మంటలను అదుపు చేశారు. ఈప్రమాదంలో సుమారు రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. నష్టం వివరాల నివేదికను ఆర్ఐ కరుణ్‌కుమార్, ఇన్‌చార్జ్ వీఆర్‌ఓ తిరుపతిరావు ఉన్నతాధికారులకు పంపించారు.

రోజూ భోజనాలను పరిశీలించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

దత్తిరాజేరు: మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటలను రోజూ పరిశీలించాలని సచివాలయ కార్యదర్శులు, సంక్షేమ అధికా రులకు ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంతో కలిసి సచివాలయ కార్యదర్శులు, సంక్షేమ అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఈసంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పలు పాఠశాలల్లో వంట నిర్వాహకులు మెనూ పాటించడం లేదని, వంటకాలు రుచికరంగా వండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. అందుకే పాఠశాలలను రోజూ సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికర భోజనం అందించేలా పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని చెప్పారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- రెండోరోజూ కొనసాగిన విజయనగర ఉత్సవ్



లయన్స్ క్లబ్ లో నృత్య ప్రదర్శన



ఆనంద గజపతి కళాక్షేత్రంలో బీపీ నారాయణ సంగీత కచేరి

విజయనగరం: పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలకు అనుబంధంగా నిర్వహించిన విజయనగర ఉత్సవాలు రెండోరోజైన సోమవారం వేడుకగా సాగాయి. 13 వేదికల్లో నిర్వహించిన ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. విజయనగరం సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన ప్రజానీకంతో విజయనగరం కిటకిటలాడింది. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన.. రాజీవ్ క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడా సంబరాలు.. అయోధ్యా మైదానంలో నిర్వహించిన పెట్ షో.. ఆనందగజపతి ఆడిటోరియంలో నిర్వహించిన సంగీత ప్రదర్శనలు.. లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో ప్రదర్శించిన కళాకారుల ప్రదర్శనలు.. గురజాడ కళాభారతిలో నిర్వహించిన నాటకాలు.. బొంకులదిబ్బపై ప్రదర్శించిన సురభి నాటక ప్రదర్శనలు.. కోట జంక్షన్ వద్ద నిర్వహించిన పులివేష ప్రదర్శనలు అబ్బురపరిచాయి. అయోధ్యా మైదానంలో సోమవారం రాత్రి నిర్వహించిన మెగా మ్యూజికల్ నైట్ ప్రేక్షకులను ఉర్రూతలూగించిది. రింగురోడ్డు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఆనందోబ్రహ్మ కార్యక్రమం అందరినీ ఆనందడోలికల్లో ముంచెత్తింది.

మృతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం



రూ.50 వేల నగదు, రూ.9.50 లక్షల చెక్కును అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లి: కంటకాపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి రెడ్డిపేట గ్రామానికి చెందిన రెడ్డి సీతంనాయుడు మృతి చెందాడు. ఆయన కుటుంబానికి రైల్వేశాఖ నుంచి వచ్చిన రూ.10 లక్షల నష్ట పరిహారం చెక్కును మృతుడు భార్య సూరీడుకు చీపురుపల్లిలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సోమవారం అందజేశారు. రూ.50 వేల నగదు, రూ.9.5 లక్షల చెక్కును అందించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల పరిహారం కూడా త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు.రెడ్డిపేట వైఎస్సార్‌సీపీ నాయకుడు కరణం ఆది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50,116 విరాళం



ట్రస్టు బోర్డు సభ్యులకు నగదు అందజేస్తున్న దాత రాజశేఖర్

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విశాఖప ట్నానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి బాదాన రాజశేఖర్ రూ.50,116 విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణ ప్రాంగణం వద్ద ట్రస్టు బోర్డు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, గంట్యాడ విష్ణుమూర్తి, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, దాసరి రవి తదితరులకు సోమవారం ఆయన నగదు అందజేశారు. ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో నే ఆలయాన్ని నిర్మిస్తున్నామని, ఇంకా దాతలు ముందుకొచ్చి సహాయం అందజేయాలని కోరారు.

శ్మశానవాటికకు సీసీరోడ్డు నిర్మాణం



బుధరాయవలస శ్మశానవాటికకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు

మెరకముడిదాం: మండలంలోని బుధరాయవలస గ్రామంలో శ్మశానవాటికకు రూ.31.20 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం చేపడుతు న్నారు. శ్మశానవాటికకు రోడ్డు లేక వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లా రు. ఆయన ఆదేశాలతో ఉపాధిహామీ అధికారులు సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుచేశారు. గ్రామం నుంచి శ్మశాన వాటిక వరకు 450 మీటర్ల సీసీరోడ్డు నిర్మాణ పనులు రెండు రోజుల క్రితం ప్రారంభించారు. మరో రెండు రోజుల్లో పనులు పూర్తికానున్నాయి. సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన జెడ్పీ చైర్మన్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ



ప్రజారక్షణభేరి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

లక్కవరపుకోట: ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం నవంబర్ 15వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న ప్రజారక్షణ భేరీ బహిరంగసభను విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు గాడి అప్పారావు, తరణి వెంకటరమణ కోరారు. చలో ప్రజారక్షణ భేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రికలను మండలకేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పాలనలో దేశం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. అన్నదమ్ముల్లా ఉన్న రాష్ట్రాల మధ్య విద్వే షాలను రగులుస్తోందన్నారు. కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తేందుకు నిర్వహించనున్న బహిరంగసభకు కార్మికులు, కర్షకులు, ప్రజలు తరలిరావాలని కోరారు. సీపీఐ నాయకులు గొంప రామకృష్ణ, రామలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.